ఇరుకు రోడ్డుతో ఇబ్బందులు

- డబుల్ రోడ్డు నిర్మాణానికి మోక్షమెప్పుడో..
- అల్వాల ఎక్స్‌రోడ్డు నుంచి డొక్కలబావికి సింగిల్ రోడ్డు
- పెరుగుతున్న వాహనాల రద్దీ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : అల్వాల ఎక్స్ రోడ్డు నుంచి మండల కేంద్రం మీదుగా డొక్కల బావితండా వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం... కొద్ది రోజుల్లోనే పనులు ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని ప్రతి సభ, సమావేశాల్లో ప్రజా ప్రతినిధులు తమ ఉపన్యాసాల్లో ఎన్నో ఏళ్లుగా పేర్కొంటున్నా ఆ మాటలు మాత్రం ఆచరణకు నోచుకోవడం లేదు. దీంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అల్వాల ఎక్స్‌రోడ్డు నుంచి తిరుమలగిరి(సాగర్)మండల కేంద్రం మీదుగా డొక్కలబావితండా దాకు వెళ్లే సింగిల్ లేన్ రోడ్డుతో వాహనదారులు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. తిరుమలగిరి మండల కేంద్రంగా ఏర్పడిన తరువాత వాహనాల రద్దీ పెరిగింది. రద్దీకి అనుగుణంగా రోడ్డు విస్తరణ లేకపోవడంతో ప్రయాణం ఇబ్బందిగా, ప్రమాదకరంగా మారింది. నిత్యం రోడ్డుపై వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. మండలం ఏర్పాటైన మూడు, నాలుగేళ్లలోనే ఈ రోడ్డును డబుల్‌రోడ్డుగా ఏర్పాటు చేస్తారని ప్రజలు భావించారు. కానీ ఎనిమిదేళ్లు అవతున్నా, ప్రభుత్వాలు మారినా నేటికి ఎదురుచూపులుగానే మిగిలిపోయింది.



రోడ్డు ఇరుకుగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

ఎదురుగా వాహనం వస్తే ఇబ్బందే..

మండల కేంద్రంగా ఏర్పాటు కాకముందే ఈ రహదారి నిత్యం రద్దీగా ఉండేది. మండల కేంద్రంగా ఏర్పడిన తవారుత రద్దీ మరింత పెరిగింది. మండల పరిధిలోని గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలన్నా, హాలియా, దామరచర్ల, అడవిదేవులపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లాలన్నా ఈ రహదారి నుంచే వెళ్లాల్సి ఉంటుంది. ఆటోలు, కార్లు, బైకులతో పాటు లారీలు, ట్రాక్టర్లు తదితర వాహనాల రాకపోకలు పెరగడంతో సింగిల్ లేన్ రోడ్డులో ఎదురుగా వాహనాలు వస్తే మరో వాహనం వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది. దీంతో ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రణాలు కోల్పోయినవారు ఉన్నారు. దీనికి తోడు మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలు రోడ్డు పక్కనే ఉండటంతో ఆ ప్రాంతం మరింత రద్దీగా ఉంటుంది. అక్కడ ఎదురెదురుగా వచ్చే చిన్నపాటి వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఉన్న సింగిల్ లేన్ రోడ్డు కూడా గుంతలమయంగా మారింది. ఆ గుంతల్లో వర్షపు నీరు నిలువ ఉంటుండటంతో వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారిపై ప్రయాణించే వాహనదారులు నరక యాతన పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి డబుల్‌రోడ్డుగా మార్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రాకపోకలకు ఇబ్బంది



అల్వాల ఎక్స్‌రోడ్డు నుంచి మండల కేంద్రం మీదుగా డొక్కలబావితండా కు వెళ్లే సింగిల్‌లేన్ రోడ్డుతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మండల కేంద్రంగా ఏర్పడిన తరువాత ర ద్దీ పెరిగింది. డబుల్ రోడ్డుగా మార్చాలని ఎన్నో సంవత్సరాలుగా మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవడం లేదు.

– నాగేండ్ల వెంకట్‌రెడ్డి, తిరుమలగిరి

ఇరుకు రోడ్డుతో ఇబ్బంది



సింగిల్‌లేన్ రోడ్డుతో ప్రయాణం ప్రమాదకరంగా ఉంది. రోడ్డు ఇరుకుగా ఉండి ఎదురుగా వచ్చే వాహనాలు దాటే క్రమంలో పలుసార్లు ప్రమాదాలు జరిగాయి. ఈ రోడ్డుపై వాహనాల రాకపోకలు పెరిగాయి. డబుల్‌రోడ్డుగా మార్చి వాహనదారులకు ఉపశమనం కలిగించాలి.

– రమావత్ లాలు నాయక్, సుంకిశాలతండా

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి



డిండి : కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రవీంద్రకుమార్

- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

డిండి : అమలు కానీ హామీలిచ్చి మోసం చేసి గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. శనివారం డిండి మండలపరిధిలోని ఎర్రగుంటపల్లిలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురిని గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు రాజీనేని వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, పార్టీలో చేరిన వారిలో దేవయ్య, పర్వతాలు, వెంకటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలి

కొండమల్లేపల్లి : దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్‌ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో అయ్యప్పస్వామి సేవా సదన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మాకం చంద్రమౌళి, బొడ్డుపల్లి కృష్ణ, మాడం రాములు, నల్లగాసు సత్యనారాయణ, పగిడిమర్రి సతీష్, సి.హెచ్ జయలక్ష్మి, జానీబాబా, వాజీద్, వి. బాలు, లక్ష్మణ్, గణేష్, రాజు, మణి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

పెద్దఅడిశర్లపల్లి : బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14న చేపట్టనున్న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. శనివారం మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు సత్యనారాయణగౌడ్, వెంకటయ్యగౌడ్, లింగయ్యయాదవ్, ఈదయ్యగౌడ్, మారయ్యగౌడ్, రాములుగౌడ్, రాములు, లక్ష్మయ్య పాల్గొన్నారు.



పెద్దఅడిశర్లపల్లి : మాట్లాడుతున్న బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్

బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయాలి

మిర్యాలగూడ టౌన్ : బీసీల రిజర్వేషన్లపై బీసీలకు జరుగుతున్న అన్యాయంపై గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు బీసీలు ఏకం కావాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని రామచంద్రాగూడెంలో సంఘం కార్యాలయంలో బీసీ యువజన సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు జక్కా నాగేశ్వర్‌రావు, సురేష్ యాదవ్, రమేష్, సతీష్, రాజశేఖర్, వెంకట్, పురుషోత్తం, గంగాధర్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన ఉండాలి



త్రిపురారం : కేవీకే కంపాసాగర్‌లో ప్రధాని మోదీ ప్రసంగాన్ని వీక్షిస్తున్న రైతులు

త్రిపురారం : వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయాలని రైతులకు కేంద్రం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) కంపాసాగర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ చంద్ర శేఖర్ అన్నారు. శనివారం మండలంలోని కేవీకే కంపాసాగర్ ఆధ్వర్యంలో జిల్లాలోని రైతులకు ప్రదాని మోదీ వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రసంగించిన ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష ప్రసారంలో ప్రదాని మోదీ అపరాలు, నూనె గింజల సాగు, మత్స్య పరిశ్రమ, పశు సందర్శక శాఖలలో రైతులకు ఉపయోగపడేవిదంగా మార్పులు తీసుకోచ్చేందుకు నూతన ప్రాజెక్టులు తీసుకోస్తున్నట్లు ప్రసంగించారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేవీకే కోఆర్డినేటర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం మేరకు రైతులు వ్యవసాయ పంటల సాగులో సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయం చేస్తూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరి పరిశోధన స్థానం హెడ్ డాక్టర్ లింగయ్య, సస్య రక్షణ శాస్త్రవేత్త రాములయ్య, ఉద్యాన వన శాస్త్రవేత్త హిమబిందు, డాక్టర్ శివ ప్రసాద్, మునుగోడు ఏడీఏ వేణుగోపాల్, హలియా ఏడీఏ సరిత, పలువురు వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : రైతు వేదిక వద్ద ప్రధాని మోదీ ప్రసంగాన్ని వీక్షిస్తున్న అధికారులు, రైతులు

స్థిరమైన వ్యవసాయ పద్ధతులు పాటించాలి

మిర్యాలగూడ టౌన్ : స్థిరమైన వ్యవసాయ పద్ధతులను సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ ఏడీఏ సైదా, ఏఈఓ ఎండీ షఫీలు అన్నారు. శనివారం ప్రధాన మోదీ ధన ధ్యాన కృషి యోజనను ఢిల్లీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌ను స్థానిక రైతు వేదికలో రైతులతో కలిసి వారు వీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2025 -2031 ఆర్థిక సంవత్సరానికి అమలు చేసే పథక ప్రణాళిక ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచి రైతుల ఆదాయాన్ని మెరుగు పరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ మార్కెటింగ్ మేనేజర్ ఎస్. కరప్పయ్యలతో పాటు మిర్యాలగూడ, త్రిపురారం, హలియా, ఖమ్మం, ఫెర్టిలైజర్స్ డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు పీఆర్‌సీ అమలు చేయాలి

నల్లగొండ టౌన్: పెన్షనర్లకు పీఆర్‌సీ, డీఆర్‌లను ప్రభుత్వం త్వరగా అమలు చేయాలని పెన్షనర్ల సంఘం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ బి.మోహన్ రావు డిమాండ్ చేశారు. నల్లగొండలోని సంఘం భవనంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పెన్షనర్లకు నగదు రహిత వైద్యాన్ని అమలు చేయాలన్నారు. అనంతరం కొత్తగా ఎన్నికైన మండల కార్యవర్గంతో ఎన్నికల అధికారి కోట్ల రామలింగం ప్రమాణం స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా 40 మంది పెన్షనర్ల జన్మదిన వేడుకలు నిర్వహించి జ్ఞాపికలను అందించారు. సమావేశంలో సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎస్.ఆంజనేయులు, సంఘం మండలాధ్యక్షుడు గజవెల్లి సత్యం, కార్యదర్శులు యాదవాసుదేవ్ ,జెల్లా పుల్లయ్య, జి.సుధాకర్ ,ఎం శేషారెడ్డి తదితరలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి యాదవ్‌కు నివాళి



రామ్మూర్తి యాదవ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లింగయ్య యాదవ్, తదితరులు

త్రిపురారం : మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి యాదవ్ ఆరో వర్ధంతిని త్రిపురారం మండలంలోని పెద్దదేవుపల్లిలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ రాంమ్మూర్తి యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజకీయంగా ఆయనతో ఉన్న అనుబందన్ని నేమరువేసుకున్నారు. అనంతరం లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన నేత గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ అన్నారు. ఆ యన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన కోటేష్ యాదవ్, గుండెబోయిన నగేష్ యాదవ్, రావుల శ్రీనివాస్, రావుల రాంబాబు, పల్లెబోయిన రామలింగయ్య, బడుగుల యశ్వంత్ పలు రాజకీయ పార్టీల నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన ఇల్లందుల సోవమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. శనివారం మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి మృతురాలు సోవమ్మ ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రూ. 5వేలు ఆర్థికసాయంగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి ఆలంపల్లి జానయ్య, అనుముల భరత్ రెడ్డి, చిలుముల శ్రీనివాస్, పీటీ రవి, అనుముల అనంత రెడ్డి, నగిరి శ్రీను పాల్గొన్నారు.

కూలిన విద్యుత్ స్తంభాలు



బాపూజీనగర్‌లో విరిగిని విద్యుత్ స్తంభాలు

- చెట్ల తొలగింపుతో ఈ ఘటన
- రోజంతా కాలనీలో కరెంట్ బంద్
- ఇబ్బందులు పడ్డ కాలనీవాసులు

మిర్యాలగూడ అర్బన్ : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఐదు విద్యుత్ స్తంభాలు రోడ్డుపై విరిగి పడిన సంఘటన శనివారం పట్టణంలోని బాపూజీ నగర్‌లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీలో విద్యుత్ స్తంభాల వద్ద వైర్లకు ఆనుకొని ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంలో భాగంగా చర్యలు చేపట్టిన విద్యుత్ అధికారులు కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపి వేసి చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ క్రమంలో కాలనీలో ఉన్న ఒక పెద్ద చెట్టుకు ఉన్న కొమ్మలను తొలగించాల్సిన సిబ్బంది ఏకంగా చెట్టు మొదలునే కోశారు.



నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్న అధికారులు

దీంతో ఆ పెద్ద చెట్టు ఒక్కసారిగా పక్కనే ఉన్న విద్యుత్ వైర్లపై పడింది. దీంతో కాలనీలోని ఐదు విద్యుత్ స్తంభాలు ఏక కాలంలో విరిగి పడ్డాయి. ఆ శబ్దంతో కాలనీ ప్రజలు భయాందోళనకు గురి కాగా ఆ సమయంలో రోడ్డుపై వాహనాలు కాని, పౌరులుకాని లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సంఘటనా స్థలానికి చేరుకున్న కాలనీ ప్రజలు విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెట్ల కొమ్మలను తొలగించాల్సి ఉండగా చెట్టు మొదలును తొలగించడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. తేరుకున్న విద్యుత్ అధికారులు విరిగిపడిన విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన స్తంభాలు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. కాగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఉదయం నుంచి రాత్రి వరకు కూడా కాలనీలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కాలనీ ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.

నీట మునిగిన వైకుంఠధామం



వైకుంఠధామంలో నిలిచిన వర్షపు నీరు

కొండమల్లేపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల కోసం గత ప్రభుత్వ హయాంలో లక్షలు వెచ్చించి వైకుంఠధామాలను నిర్మించారు. కాని కొండమల్లేపల్లి మండల పరిధిలోని జానిగాని తండా గ్రామ పంచాయతీలో 12 లక్షల 60 వేలతో పచ్చర్లబావి కుంట సమీపంలో నిర్మించడంతో 3రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కుంట పూర్తిగా నిండడంతో వైకుంఠధామం పూర్తిగా జలమయమైంది. దీంతో మృతదేహాలను ఖననం చేసే ప్రదేశం చుట్టూ నీరు చేరింది. దీనివల్ల మృత దేహాల ఖననానికి ఇబ్బంది ఏర్పడిందని చెప్పొచ్చు. ముందు చూపు లేకుండా స్థలం ఉంది కదా అని ఆలోచించకుండా నిర్మించడంతో ఇటువంటి సమస్యలతో ప్రభుత్వ ధనం వృథా అయ్యిందనే చెప్పొచ్చు.



ఖనన ప్రదేశం చుట్టూ నిలిచిన నీరు

అంధకారంలో బీసీ కాలనీ

కొండమల్లేపల్లి : పట్టణ కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల బీసీ కాలనీకి వెళ్లే రహదారి వెంట ఉన్న విద్యుత్ స్తంభాలకు లైట్లు వెలగకపోవడంతో రాత్రి వేల చీకటి అలుముకుంటుంది. దీంతో రోడ్డు వెంట వెళ్లే పాదచారులకు, ద్విచక్ర వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు లైట్లు వెలగడం లేదని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. ఆ కాలనీ నుంచి వెళ్లాలంటే ప్రజల భయాందోళనకు గురువుతున్నారు. పంచాయతీ అధికారులు త్వరితగతిన లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



కాలనీలో వెలగని వీధి లైట్లు

నిరుపయోగంగా మరుగుదొడ్లు



తాళం వేసి ఉన్న మరుగుదొడ్లు

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రత్యేక నిధులతో నిర్మించిన మరుగుదొడ్లు కొంత కాలంగా తాళాలు వేసి నిరుపయోగంగా ఉన్నాయి. ఈ మరుగుదొడ్లను పట్టించుకునేవారు లేరు. నిత్యం రద్దీగా ఉండే మండల కేంద్రంలో మరుగుదొడ్లు ఉపయోగంలో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంగా కారణంగా నిరుపయోగంగా మారాయని ప్రజలు పేర్కొంటున్నారు. అధికారులు ఇప్పటికై న మరుగుదొడ్లను ఉపయోగంలోకి తీసుకరావాలని కోరుతున్నారు.

ఆదమరిస్తే ప్రమాదమే

గుర్రంపోడు : మండలంలోని పలు గ్రామాల మధ్య రహదారులను ఆనుకొని బావులు ప్రమాదకరంగా ఉన్నాయి. భూగర్భజలాలు పైకి రావడంతో ప్రస్తుతం రోడ్డుకు సమాంతరంగా ఉంచి నాచు పట్టి గుంతనో, బావినో తెలియక ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఉపాధి హామీ నిధులతో రోడ్డు పక్కన బావులను గుర్తించి వాటిని పూడ్చివేయడం లేదా వినియోగంలో ఉంటే బావి ఉన్నచోట సైడ్ వాల్ నిర్మించేవారు. పిట్టలగూడెం వద్ద రోడ్డు పక్కన మూలములువులో బావి ఉండటంతో బస్సులు నడిచే ఈ దారిలో ప్రమాదం పొంచి ఉంది. రోడ్డు ప్రక్కన గల బావుల రక్షణగా గైడ్‌వాల్ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



వెంకటాపురం- కోయగూరోనిబావి రహదారిలో రక్షణ గోడ లేకుండా ఉన్న బావి



నల్లగొండ - దేవరకొండ ప్రధాన రహదారి నుంచి పిట్టలగూడెం రోడ్డులో..



పిట్టలగూడెం - వెంకటాపురం రోడ్డులో

క్లుప్తంగా

మృతురాలి కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నిడమనూరు : నిడమనూరు కోర్టు అదనపు ప్రభుత్వ న్యాయవాది (ఏజీపీ) ఉన్నం చిన వీరయ్య మాతృమూర్తి ఉన్నం బుచ్చమ్మ ఇటీవల మృతిచెందారు. శనివారం బుచ్చమ్మ దశదిన కర్మకు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు హాజరై ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించారు. పరామర్శించిన వారిలో మేరెడ్డి వెంకట్రాహుల్, పెద్దవూర లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ నాయకుడు మారుపాక వెంకటేశ్వర్లు, మేరెడ్డి వెంకటరమణ, శ్రీను, శ్రీను, రవి ఉన్నారు.

గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ నజిమాబేగం

మిర్యాలగూడ టౌన్ : గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ నజీమాబేగం సూచించారు. శనివారం పట్టణంలోని గాంధీనగర్‌లో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా చిరు ధాన్యాలతో పాటు ఆహర పదార్థాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎల్లమ్మ, భారతి, వాణి, సైదమ్మ, హెల్పర్లు రమణ, ఎల్లమ్మ, రాధిక, కవిత, ఏఎన్‌ఎం మాధవి, ఆశా వర్కర్లు లక్ష్మి, గీత, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులున్నారు.

సీజేఐపై దాడి వెనుక శక్తులను బయటపెట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాగార్జున

నల్లగొండ టౌన్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై మతోన్మాది దాడి చేసేయత్నం చేయడం దేశ చరిత్రలో చీకటి రోజని, దీని వెనుక ఉన్న శక్తులను ప్రభుత్వం బయటపెట్టాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండలో నిర్వహించిన సామాజిక, ప్రజా సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీజేఐపై దాడికి యత్నించిన రాకేశ్‌కుమార్‌ను అరెస్టు చేయాలని, అతడి వెనుక ఉన్న ఆర్‌ఎస్‌ఎస్, సంఘ్ పరివార్‌కు చెందిన వారిని కూడా బయటపెట్టాలన్నారు. దళిత మేధావి జస్టిస్ గవాయ్ సుప్రీంకోర్టు చీఫ్‌గా ఉండడం బీజేపీకి నచ్చడం లేదన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేశ్, నాయకులు కొండా వెంకన్న, దండంపల్లి సత్తయ్య, బొడ్డుపల్లి వెంకటేశ్, గుండాల నరేశ్, కట్టా లింగస్వామి పాల్గొన్నారు.

చిన్నారులకు ఆట వస్తువుల పంపిణీ



చిన్నారులకు ఆట వస్తువులు అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నల్లగొండ: జిల్లా కేంద్రంలోని పానగల్ అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు శనివారం నేలటి రాము సహకారంతో లయన్స్ క్లబ్ నల్లగొండ నోబుల్ ఆధ్వర్యంలో ఆట వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు వెంకట్ రెడ్డి, నాగేశ్వర్‌రావు, అయ్యప్పరెడ్డి, బుర్రి కృష్ణ శేఖర్, కరుణాకర్‌రెడ్డి, నవనీత పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఉద్యమించాలి

నకిరేకల్ : మహిళలు తమ హక్కుల సాధనకు ఉద్యమించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడగు ప్రభావతి కోరారు. ఐద్వా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం నకిరేకల్ పట్టణంలో కరపత్రాలను పంపిణీ చేశారు. నేటికీ మహిళలను చిన్నచూపు చూసే వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నబోయిన నాగమణి, పట్టణ అధ్యక్షురాలు పన్నాల శశికళ, ప్రతినిధులు పాల్గొన్నారు.